WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శుక్రవారం 4 అక్టోబర్ 2024

పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం



# కొండా సురేఖ రాజీనామా?

## అధిష్టానం సీరియస్!

**కేటీఆర్ ను ఇరకాటంలో పెట్టాలని షాకింగ్ కామెంట్స్!**

**సురేఖ రాజీనామాకు డిమాండ్!**

**సోషల్ మీడియాలో ఆమెపై ట్రోల్స్!**

**దసరాకు ముందే మంత్రి వర్గ విస్తరణ?**

**సురేఖకు మంత్రి పదవీ గండం తప్పనట్లేనా?**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి

తెలంగాణ మంత్రి కొండపై సురేఖ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రముఖ హీరోయిన్ సమంత పై చేసిన సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఒక ప్రముఖ హీరోయిన్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి అత్యంత దారుణంగా కొండా సురేఖ చేసిన సంచలన ఆరోపణలు ప్రతి ఒక్కరిని విస్మయానికి గురిచేస్తున్నాయి.

**కేటీఆర్ ను ఇరకాటంలో పెట్టాలని షాకింగ్ కామెంట్స్!**

రాజకీయంగా మాజీ మంత్రి కేటీఆర్ ను ఇరకాటంలో పెట్టాలని చూసిన కొండా సురేఖ ఎన్ కన్వెన్షన్ కూల్చివేత ఆపాలంటే కేటీఆర్ సమంతను పంపించాలని అడిగాడని, నాగార్జున నాగచైతన్య సమంత పైన కేటీఆర్ దగ్గరకు వెళ్ళమని ఒత్తిడి తెచ్చారని దీనికి సమంతా -మిగతా2లో

## బాలాత్రిపురసుందరిగా

# భద్రకాళీ

## ఆలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

వరంగల్

ప్రసిద్ధ భద్రకాళీ దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు ఉత్సవాలను ప్రారంభించారు. తొలిరోజు అమ్మవారిని బాలాత్రిపురసుందరిగా అలంకరించారు. ఉదయం నిత్యాహ్నికం, గణపతి పూజ, పూర్ణాభిషేకం నిర్వహించారు. భేరీ పూజ నిర్వహించిన అనంతరం ధ్వజారోహణం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషు -మిగతా2లో



# కొండా సురేఖ వివాదాన్ని ముగిద్దాం

## సినీ ప్రముఖులకు కాంగ్రెస్ విజ్ఞప్తి



**హైదరాబాద్ :** తెలుగు పరిశ్రమలో పెను దుమారం రేపిన మంత్రి కొండా సురేఖ కామెంట్స్ చిచ్చు ఇంకా చల్లారలేదు. దీనిపై అమె ఒకడుగు వెక్కి తగ్గి వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నా సినిమా ఇండస్ట్రీ నుంచి ఎదురుదాడి కొనసాగుతూనే ఉంది. ఫిల్మ్ ఛాంబర్ కూడా ప్రత్యేకంగా సమావేశమై దీనిపై చర్చించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే ఈ వివాదానికి ముగింపు పలకాలని కాంగ్రెస్ ప్రయత్నాలు ప్రారంభించింది. కొండాసురేఖ తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకున్నందున ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పెట్టాలని సినీ ప్రముఖులను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఇరు వైపుల కూడా మహిళలే ఉన్నందున అర్థం చేసుకొని శాంతించాలని కోరారు. తప్పును గ్రహించి కొండా సురేఖ వెనక్కి తగ్గారన్నారు. అందుకే వివాదాన్ని ముగిస్తే సమంజసంగా ఉంటుందన్నారు. అదే టైంలో కొండా సురేఖపై కేటీఆర్ చేసిన కామెంట్స్, ట్వీట్‌లను కూడా పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు, మంత్రులు, కాంగ్రెస్ కార్యకర్తలకి కూడా మహేష్ కుమార్ గౌడ్ పలు సూచనలు చేశారు. వివాదాల జోలికి పోవద్దని సూచించారు. ఏదైనా విషయంపై మాట్లాడే టైంలో జాగ్రత్తగా ఉండాలని హితవుపలికారు. పదాలు వాడే క్రమంలో కంట్రోల్డ్‌గా ఉండాలన్నారు.

మరోవైపు కేటీఆర్‌పై తీవ్రంగా విమర్శలు చేసే క్రమంలో అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండ సురేఖ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే ఇవి పెను దుమారానికి కారణమయ్యాయి. ఆమె మీద ఫైర్ అవుతూ తెలుగు ఇండస్ట్రీలోని పెద్దలంతా గళం విప్పారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటని ప్రశ్నించారు. అటు అక్కినేని ఫ్యామిలీ కూడా తమను రాజకీయాల్లోకి లాగొద్దని అభ్యర్థించారు. సమంత కూడా ఘాటుగా స్పందించారు.

వివాదం ముదురుతుందని గ్రహించిన తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. బుధవారం రాత్రి కొండా సురేఖతో మాట్లాడి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతో వెంటే సమంతను ట్యాగ్ చేస్తూ కొండా సురేఖ ట్వీట్ చేశారు. తను తప్పుగా మాట్లాడినట్టు అనిపిస్తే తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకుంటానంటూ చెప్పుకొచ్చారు.

నా వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే కానీ మీ మనోభావాలను దెబ్బతీయడం కాదు.స్వయం శక్తితో మీరు ఎదిగిన తీరు నాకు కేవలం అభిమానం మాత్రమే కాదు.. ఆదర్శం కూడా.

## కొండా సురేఖ రాజీనామా?

-మొదటి పేజీ తరువాయి

అంగీకరించకపోవడంతో నాగచైతన్య విడాకులు ఇచ్చాడని మంత్రి కొండా సురేఖ దారుణమైన వ్యాఖ్యలు చేశారు.

సురేఖ రాజీనామాకు డిమాండ్!

సోషల్ మీడియాలో ఆమెపై ట్రోల్స్!

ఈ ఆరోపణలతో నోటికొచ్చినట్టు మాట్లాడే కొండా సురేఖ మంత్రి పదవికి అనర్హురాలని పెద్ద ఎత్తున ఆమె తీరు పైన వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఆమె తక్షణమే రాజీనామా చేయాలని ప్రత్యర్థి పార్టీల నుండి డిమాండ్ విన్పిస్తోంది. ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి ఈ విధంగా ఒక మహిళ పట్ల అత్యంత హేయమైన దారుణమైన వ్యాఖ్యలు చేయడం మన రాజకీయాలను ఎటువైపు తీసుకు వెళుతుందని ఇప్పటికే పలువురు ప్రశ్నిస్తున్నారు.

రాజకీయాలలో దిగజారుడుతనాన్ని ప్రతి ఒక్కరు నిలదీస్తున్నారు.

ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖ మంత్రి పదవికి అనర్హురాలని పెద్ద ఎత్తున ఆమె పైన వ్యతిరేకత వినిపిస్తోంది. రాహుల్ గాంధీకి సైతం కొండా సురేఖ యొక్క అనుచిత వైఖరి పట్ల ఫిర్యాదులు వెల్లువగా మారాయి. ఇక నాగ చైతన్య, నాగార్జున, సమంత అభిమానులు కొండా సురేఖను టార్గెట్ చేసి సామాజిక మాధ్యమాల్లో ట్రోలింగ్ చేస్తున్నారు.

దసరాకు ముందే మంత్రి వర్గ విస్తరణ?

కొండా సురేఖ తాను చేసిన అనుచిత వ్యాఖ్యలతో రాజకీయంగానే కాదు ఒక వ్యక్తిగా ఒక మహిళగా చనిపోయారని కొందరు కీర్తిశేషులు కొండా సురేఖ అంటూ పోస్టులు పెడుతున్నారు. ఆమె మంత్రి పదవికి రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ జరగాల్సిఉన్న సమయంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనతో దసరాకు ముందే మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని భావిస్తున్నారు.

**సురేఖకు మంత్రి పదవీ గండం తప్పనట్లేనా?**

అయితే ఇదే సమయంలో కొండా సురేఖపట్ల ఒక్కసారిగా వ్యక్తం అవుతున్న నిరసన ఆమె మంత్రి పదవికి గండం తప్పనట్లేనా?అన్న విశయం చర్చనీయాంశం అయింది. కొండా సురేఖ తీరు పైన అధిష్టానం కూడా సీరియస్ గా ఉన్నట్టు సమాచారం. సొంత పార్టీలో కూడా ఆమె పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సురేఖ చేసిన వ్యాఖ్యలతో ఆమెకు మాత్రమే కాదు పార్టీకి ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వస్తుందని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు భావిస్తున్నారు.

**కొండా సురేఖ మంత్రి పదవికి ఉద్వాసన?**

ఈ క్రమంలోనే త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో కొండా సురేఖను మంత్రి పదవి నుండి తొలగిస్తారని భావిస్తున్నారు. నోటికి కంట్రోల్ లేకుండా మాట్లాడుతున్న కొండ సురేఖ కు ఉద్వాసన పలికే ఆలోచనలో కూడా అధిష్టానం ఉందని ప్రస్తుతం చర్చ జరుగుతుంది మరోవైపున కొండా సురేఖ వ్యాఖ్యల పైన అధిష్టానం ఏ విధంగా స్పందిస్తుంది? సురేఖ మంత్రి పదవి విషయంలో సీరియస్ స్టెప్ తీసుకుంటుందా? అన్నది మరికొద్ది రోజుల్లో తెలియనుంది.

## డిజిటల్ కార్డు సర్వేను సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి :** డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెంలో జరుగు తున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రి యను గురువారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డిఓ మంగిలాల్ ను నియమించామని తెలిపారు. మున్సిపల్, బుర్రకాయలగూడెం లలో జరుగుతున్న సర్వే ప్రక్రియ కు రెండు టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టీముకు ముగ్గురు సిబ్బందిని నియమించి నట్లు తెలిపారు. అవసరం మేరకు సర్వేకు అదనపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియలో కుటుంబం యొక్క సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ అధికారి బృందాల పనితీరును పర్యవేక్షణ చేయాలని అన్నారు. కుటుంబ గుర్తింపు కోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కుటుంబంలో ఎంత మంది ఉన్నారు, వారి సమగ్ర వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఎక్కువ వయసు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని అన్నారు. దీంతో పాటు ఇతర కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందని తెలిపారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా ఫోటోలు తీయాలని అన్నారు.

## బుడగ జంగాల కాలనీకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రణవ్

**హుజురాబాద్:** మాట ఇవ్వడమే కాదు దాన్ని నిలబెట్టుకున్నప్పుడే నిజమైన లీడర్ అవుతాడని దానికి తగ్గట్టుగా పని చేసిన పెట్టిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ గతంలో వర్షాలు కురిసినప్పుడు వరద ప్రవాహం అంతా హుజురాబాద్ పట్టణంలోని గాంధీనగర్ లోని బేడ బుడగ జంగాల కాలనీ లోని గృహాలకు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న ప్రణవ్ అక్కడ నివసించే ప్రజలు మా కాలనీ యొక్క అవస్థలు చూడమని తెలుపగా స్పందించిన త్వరలోనే మీ కాలనీకి తగిన సాయం చేస్తానని మాట ఇవ్వడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రోజున ఆ కాలనీలో మొరం పోయించి చదును చేపించారు. భారీ వర్షాలు కురుసిన ప్రతీ సమయంలో కాలనీ అస్తవ్యస్తం అవుతుందని,ఇన్నాళ్లుగా తమ కాలనీని పట్టించుకునే నాథుడే కరువయ్యాడనీ, సమస్య చెప్పిన కొద్దిరోజుల్లోనే పరిష్కారం కృషి చేసినందుకు కాలనీవాసులు జీవితాంతం రుణపడి ఉంటామని అంటున్నారు. రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కార విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఇలాగే కొనసాగి మా సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కొన్నేళ్లుగా పరిష్కారం కానీ సమస్యలను కూడా మానవతా దృక్పధంతో చేస్తున్నాడని పలువురు కాలనీ వాసులు అభిప్రాయప డుతున్నారు.

## బేగంపేటలో అధికారుల పర్యటన

**కమాన్ పూర్ :** రామగిరి మం డలం బేగంపేటలో గురువారం ఆయా విభాగాల అధికారిలు పర్యటించారు. గ్రామానికి చెందిన దాసరి శివ ఫిర్యాదు మేరకు కమ్మరివాడలో పర్యటించిన అధికారులు మురుగునీటి కాల్వపై నెలకొన్న వివాదం గురించి ప్రజలతో మాట్లాడారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపైన కఠిన చర్యలుంటాయని కాలువ నుండి మురుగునీరు బయటకు వెళ్లకుండా ఆటంకపరిచేవారికీ గ్రామపంచాయతీ నుండి నోటీసులు పంపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డి.ఎల్.పివో సతీష్ హెచ్చరించారు.ఐదు రోజుల్లో డ్రైనేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం గ్రామంలోని బొంతలవాడతో పాటు ఇతర వార్డులను సందర్శించారు సమస్యలను పరిష్కారించాలని సూచించారు.

## బాలాత్రిపురసుందరిగా భద్రకాళి

-మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళీ అమ్మవారిని ఉదయం వృషభ, సా యంత్రం మృగ వాహనంపై ఊరేగించారు. కాగా, భక్తులు బాలాత్రిపురసుందరి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే పోటెత్తారు. ఏర్పాట్లను ఆలయ ఈవో శేషభారతి, సూపరింటెండెంట్ విజయ్‌కుమార్ పర్యవేక్షించారు. మాజీ సీఎం కేసీఆర్ సమర్పించిన బంగారు ఆభరణాలను అమ్మవారికి అలంకరించారు.

**కాళేశ్వరంలో..**

కాళేశ్వరం : కాళేశ్వరంలోని శుభనందాదేవి (పార్వతి), శ్రీమహా సరస్వతి అమ్మవారి ఆలయాల్లో గురువారం అర్చకులు దుర్గాదేవి మాతను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. తొలిరోజున దుర్గాదేవిని శైలపుత్రిగా అలంకరించ గా భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. కార్యక్రమంలో ఈవో మారుతి, ఆలయ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ను పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండలం బంధనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ భూక్య దీప్ల నాయక్ అనారోగ్యం తో గార్డియాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని గురువారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి మండలం అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ గుగులోత్ సోమ్లా నాయక్ కూతురు శివాని మరణించగా, వారి పార్థివ దేహానికి గురువారం నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ అనిమిరెడ్డి జెడ్పిటిసి రఘు కుమార్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి పూసమదు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ కార్యక్రమం



**భీమదేవరపల్లి అక్టోబర్ 03 ప్రజాజ్యోతి :**

గ్రామ మంచినీటి సహాయకులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణను ఏర్పాటు చేశారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ మంచినీటి సహాయకులకు సింగిల్ ఫేస్,త్రి ఫేస్ మోటార్లు, ప్యానెల్ బోర్డు, ఎలక్ట్రికల్ పరికరాల మరమ్మతులు నిర్వాహనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సతీష్ ,ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ ఏఈ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డుల అందజేత





- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ
- పైలెట్ ప్రాజెక్ట్ సర్వేను దేశాయిపేటలో ప్రారంభించిన మంత్రి
- కుటుంబాల సమగ్ర సమాచారంతో కార్డు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడి

**వరంగల్ సిటీ, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):**

ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ కార్డులను అందజేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ తెలిపారు. గురువారం వరంగల్ నగర పరిధిలో 12 వ డివిజన్ దేశాయిపేటలో మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్ట్ గా చేపడుతున్న డిజిటల్ ఫ్యామిలీ కార్డు సర్వేను మంత్రి అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అందులో భాగంగా 200 వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ తో పాటు 500 లకే గ్యాస్ సిలిండర్లను అందజేయడం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 నుండి 10 లక్షల పెంచడం రైతులకు రుణమాఫీ చేయడం ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించే క్రమంలో రేషన్ కార్డుల కోసం ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యామిలీ యూనిట్ గా కార్డు అందజేయాలని సంకల్పించి సంబంధిత కుటుంబం యొక్క డేటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా, దేశస్థాయిలో ఆధార్ కార్డుకు ఎంతటి ప్రాముఖ్యం ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పనిచేసేలా ఎక్కడి నుండైనా ఈ కార్డు పనిచేసేలా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్డును రాష్ట్ర వ్యాప్తంగా ప్రయోగాత్మకంగా సర్వే ప్రారంభించడం జరుగుతున్నదని అందుకుగాను వరంగల్ లో రెండు డివిజన్లను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని దేశాయిపేటలో ప్రారంభించుకోవడం జరిగిందని, మరణించిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా కుటుంబంలో చేరిన వారి పేర్లను నమోదు చేయడం, ఉమ్మడి కుటుంబంలో వివాహాలు జరిగిన వారికి కుటుంబాల వారిగా కార్డులను అందజేయడం జరుగుతుందని, ప్రస్తుతం అందజేసే డిజిటల్ కార్డులో మహిళలను కుటుంబ యజమానిగా పేర్కొనడం జరుగుతుందని తెలిపారు. గత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సూచించినట్లుగా మహిళలకు భరోసా అందించడానికి వారిని యజమానులుగా పేర్కొనడం జరుగుతుందని, అదే పంథాను ప్రభుత్వం కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రయోగాత్మకంగా పైలెట్ ప్రాజెక్ట్ లో భాగం గా సర్వే చేపట్టడానికి జిల్లా కలెక్టర్, ఉద్యోగులు, సిబ్బందిని బృందాలుగా ఏర్పాటు చేసి సర్వే నిర్వహింప చేస్తారని ఇందులో ఏమైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయడానికి పైలెట్ ప్రాజెక్ట్ కింద తీసుకోవడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్ట్ సర్వే నిర్వహణకు డివిజన్ నుండి డేటా పంపించిన క్రమంలో 150 గృహాలను సర్వే చేయడానికి ప్రభుత్వం నుండి ఆమోదం లభించిందని పైలెట్ ప్రాజెక్ట్ అనంతరం అన్ని గృహాల్లో సర్వే నిర్వహించి డిజిటల్ ఫ్యామిలీ కార్డులు అందజేస్తామని డిజిటల్ కార్డులు ఇప్పిస్తామని, ప్రజల వద్దకు వచ్చే మధ్య దళారులను నమ్మవద్దని, సర్వే నిర్వహణ కార్డుల అందజేత నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరుగుతుందని ఇట్టి అద్భుతమైన ప్రాజెక్టుకు రూపు కల్పన చేసిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని, వాటికి నిరుపేదలకు అందేలా చూస్తామని, డబుల్ బెడ్ రూమ్ లకు మరమత్తులు చేసి నిరుపేదలకు అందజేస్తామని, తప్పుడు హామీలు ఇచ్చే వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్య వైద్యం అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పునరుద్ఘాటించారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిజిటల్ ఫ్యామిలీ కార్డులను అందజేయడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం సంతోషదాయకమని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీల్లో భాగంగా రూ. 500 కే సిలిండర్ ను అందజేయడం జరుగుతుందని, వ్యక్తిగత ఆధార్ కార్డు మాదిరిగా కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందజేయడం అందులో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడంతో పాటు వ్యక్తిగత కార్డులు కూడా పొందవచ్చని అన్నారు. వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో 12, 38 డివిజన్ లను పైలెట్ గా ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువ (బిపిఎల్) దారిద్ర్య రేఖకు ఎగువ (ఏపిఎల్) తో సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి పైలెట్ గా 12వ డివిజన్ ను ఎంచుకోవడం జరిగిందని ఈనెల 3 నుండి 7 వరకు సర్వే కొనసాగుతుందని, ఇక్కడ సుమారుగా 3 వేల కుటుంబాలు ఉన్నాయని అందులో నుండి 150 ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని , ఇందులో మరణించిన వారు ఉంటే వారి సమాచారాన్ని తొలగించడం కొత్తగా ఎవరైనా చేరితే సమాచారాన్ని నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇంటింటి సర్వేలో పాల్గొని మంత్రి శ్రీమతి కొండ సురేఖ, మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ, డిజిటల్ కార్డుపై నగర ప్రజలకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, కార్పొరేటర్లు కావేటి కవిత, బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, ఫురా?న్, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్, తహసీల్దార్ ఇక్బాల్, టి ఎం సి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన పోలీసుల పై చర్యలు తీసుకోవాలి

**భీమదేవరపల్లి అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :**



న్యాయవాదిపై దాడి చేసిన పోలీసులపై వెంటనే చర్య తీసుకోవాలని యువ న్యాయవాది గజ్జెల రమేష్ డిమాండ్ చేశారు. హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న కలీం పై సెప్టెంబర్ 28న మాదన్నపేట్ పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తూ న్యాయవ్యవస్థను న్యాయవాదులను కించపరుస్తూ పోలీసులు ఖలీంపై పరుష పదజాలంతో మాట్లాడి దాడి చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని న్యాయవాదుల మీద జరుగుతున్న దాడుల పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే న్యాయవాదుల రక్షణ కోసం చట్టం కూడా వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది గజ్జెల రమేష్ డిమాండ్ చేశారు.

# మూసి పై కేటీఆర్ రెండు నాలుకల ధోరణి

## టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

**ఐనవోలు అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి):**

ఐనవోలు .మూసీ నది ప్రక్షాలనకై కెటిఆర్ రెండు నాలుకల ధోరణి. ఆయన దిగజారుడు తనానికి నిదర్శనమని బండి సుధాకర్ గౌడ్ ఐనవోలు లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు ఆయన అధ్యక్షతన నానక్ రామ్ గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడర్ ఆఫీస్ లో జనవరి నెల 2022 సంవత్సరంలో అప్పటి మూసీ రివర్ డెవలప్ మెంట్ చైర్మన్ సుధీర్ రెడ్డి, స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, ఎంఆర్ డీసీఎల్ ఎండీ ఐఎఎస్ అధికారి విశ్వజిత్ కంపాటి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, చంద్ర కళ, మాలతిలతో రివ్యూ మీటింగ్ పెట్టింది వాస్తవం కాదా అని అడుగుచున్నాము. ఆ మీటింగ్ లో మూసీనది యొక్క బఫర్ జోన్ నిర్ధారించుటకు ఎడమవైపు 55 కి.మీ కుడి వైపు 55 కి.మీ. హందులు నిర్ధారించాలని ఆదేశించింది వాస్తవం కాదా అని కేటీఆర్ ను డిమాండ్ చేస్తున్నం. కేవలం త్రాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడలోని నడికుడ దగ్గర కృష్ణా నదిలో కలిసే మూసీనది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు, త్రాగు నీరుకు ఉపయోగపడ్డ మూసీ నది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాలన కార్యక్రమం చేబడితే కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక లాగా, అధికారం లేనప్పుడు ప్రజలను రెచ్చగొట్టడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా అని అడుగు చున్నాం. మూసీనది గురించి అవగాహన లేక పోవడం వలన కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ మూసీ, ఈసాల కలయికే బాపు గాట్ సంగమం. ఈ రెండు జలాశయాలు కలుషితం కాకుడదని 84 గ్రామాల్లో క్యాచ్ మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జీవోను అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చింది.. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకృతి సహజసిద్ధ సంపదను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా ధన దాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి విచ్చల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్ అధికారం ఉన్నప్పుడు ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నావా? ఘనమైన చరిత్ర కలిగిన మూసీనది దాదాపు 240 కిలోమీటర్లు ప్రవహిస్తుంది కాబట్టి ఇది కలుషితానికి గురికాకుండ పటిష్ట చర్యల్లో భాగంగా నే రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు చేయాలని కృతనిశ్చయంతో ఉన్నారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా నే మూసీపై విమర్శలు చేస్తున్నారు.. మూసీనది నిర్వాసితులకు మెరుగైన నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అని టిపిసిసి, అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ అన్నారు.



# మత్స్యకారుల కుటుంబాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



– మంత్రి చేతులమీదుగా ఉర్సు రంగసముద్రంలో అట్టహాసంగా ప్రారంభించిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమం

**వరంగల్ సిటీ, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):**

మత్స్యకార కుటుంబాలలో సిరులు కురవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 100% పై రాయితీతో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించి వరంగల్ పట్టణంలోని ఉర్సు రంగ సముద్రంలో చెరువులో చేపలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ ఒక వరమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికల రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు, నీటి వనరులన్నీ జలకళ సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలలో సిరులు కురవాలని ఆకాంక్షించారు. చేపలను పంపిణీ చేయడమే కాకుండా ఆ చేపలను పట్టుకునేందుకు మత్స్యకారులకు వలలు, తెప్పలు ఇవ్వడంతో పాటు చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు వాటిని విక్రయించేందుకు ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్య సంపదపై దృష్టి సారించగా, కేంద్ర ప్రభుత్వం కూడా మత్స్య సంపద పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద పలు రకాలుగా మత్స్య సంపద పెంపొందించేందుకు ఎస్సీ, ఎస్టీ, జనరల్ సామాజిక వర్గాలకు రాయితీపై ప్రోత్సాహకాలను అందజేస్తుందని, ఆయా



పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. రంగసముద్రంలో ఉన్న గుర్రపు డెక్క, పిచ్చి చెట్లను తొలగించి చెరువును శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 2024- 25 సంవత్సరానికి జిల్లాలోని 707 చెరువులు మరియు ఒక రిజర్వాయర్లలో 194.127 లక్షల చేప పిల్లలు 100% సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసి నెల రోజుల్లోగా 100% పంపిణీ చేయుటకు అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వరంగల్ పట్టణంలోని రంగసముద్రం చెరువులో 50 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులో ఉచితంగా సరఫరా చేయడంలో భాగంగా నిబంధనల మేరకు 50 శాతం చేప పిల్లలను పంపిణీ చేశామని, అందులో 10 వేలు బొచ్చే రకం ,12500 రోహురకం, 2500 మెరిగే రకం మొత్తం 25 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. ఉర్సు మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో 79 మంది సభ్యులు ఉన్నారని గత సంవత్సరం 40 టన్నుల చేపల దిగుబడి రాగా సంఘానికి 20 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. అదేవిధంగా 100% సబ్సిడీపై నాలుగు చెరువులలో 12.14 లక్షల రొయ్య పిల్లలను పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి, చింతాకుల అనిల్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్దన్, నాయకులు నాగపురి సంజయ్ బాబు, మేడిది మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, సంబంధిత అధికారులు, మత్స్య సంఘాల సభ్యులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహాలకు విరాళాలు అందించిన ఎస్ ఆర్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మండలం అక్టోబర్ 3 ప్రజా జ్యోతి :**

రాయపర్తి మండలంలోని పలు గ్రామాలలో దుర్గామాత విగ్రహాలకు విరాళం అందించిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.రాయపర్తి మండలంలోని తిరుమాలయపల్లి గ్రామంలో గురువారం పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలనుసారంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి శిష్యుడు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేంద్ర రాథోడ్ నాయక్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాలకు విరాళం అందించడం జరిగింది.తిరామాలయపల్లి గ్రామస్తుల కోరిక మేరకు దుర్గామాత విగ్రహానికి 17వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా కొండూరు గ్రామంలో దుర్గామాత విగ్రహానికి ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాను సారంగా దుర్గామాత విగ్రహాన్ని 11 వేల రూపాయల విరాళం అందించడం జరిగింది. దుర్గామాత విగ్రహానికి విరాళం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు వల్లాల సుధాకర్, ఇల్లంద మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, గ్రామ యువకులు శోభన్, సందీప్, రమేష్, మరియు కొండూరు గ్రామ నాయకులు కమిటీ చైర్మన్లు సత్తయ్యరావు మాజీ సర్పంచ్ ,కర్ర సరిత రవీందర్ రెడ్డి, కొండూరు గ్రామ యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం

## -వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్న గౌడ్



**తొర్రూరు, అక్టోబర్ 3 ( ప్రజా జ్యోతి ) :**

తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామములో తెలంగాణ సాంప్రదాయాలు సంస్కృతిని భావితరాలకు తెలియజేసేలా వెంకటాపురం సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహకారంతో వెంకటాపురం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొండ యాకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఎంగిలి పూల–(మొదటి రోజు) బతుకమ్మ పండుగ రోజున ఉత్తమ బతుకమ్మలుగా గెలుపొందిన మహిళలు బొలగాని సోమలక్ష్మి, పుప్పాల మంగమ్మ, మద్దెల సుశీలకు నగదు బహుమతులు కొండ యాకన్న గౌడ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ యాకన్నగౌడ్, మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెంకటాపురము గ్రామములో సేవా ట్రస్ట్ ద్వార బతుకమ్మ పోటీలు నిర్వహించడం జరుగుతుందని మహిళలు, యువతులు, చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆడుతూ, పాడుతూ., బతుకమ్మల చుట్టు చిన్న, పెద్ద తేడా లేకుండ నృత్యం చేస్తూ సంబరాలు చేశారు. వెంకటాపురము గ్రామము లో దాతల సహకారంతో ఎన్నో సంవత్సరములుగా సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వార చేయడం జరిగిందని. ప్రతి ఒక్కరూ సేవా భావంతో దాతలుగా ముందుకు వచ్చి మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరడం జరిగింది.సేవా ట్రస్ట్ కు ప్రతినెల దాతలు అందిస్తున్న సహాయ, సహకారాలు ఎల్లప్పుడు కొనసాగాలని కోరుకుంటూ. గ్రామ ప్రజల తరపున, ట్రస్ట్ తరపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు,వెంకటాపురం గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాంతినగర్ లో సిపిఎం పార్టీ మహాసభ



**చిట్యాల( ప్రజా జ్యోతి) అక్టోబర్ 3 :**
మండలంలోనిశాంతినగర్ లో సిపిఎం పార్టీ మండల మూడవ మహాసభను జిల్లా కమిటీ సభ్యులు చింతల రజనీకాంత్ జెండా ఆవిష్కరణ చేశారు. ముఖ్య అతిథిగా బంధు సాయిలు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలని అన్నారు ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారుల జవాబుదారీతనాన్ని పెంచడానికి అవినీతి అక్రమాలు నిరోధించడానికి సమాచార హక్కు చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత సిపిఎం పార్టీని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలుపరచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్ భూక్య నవీన్ ఓకే వినోద్ చింత నిప్పుల రాజమణి కుమార్ రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లుకున్న నిర్లక్షం

**మహాముత్తారం,ప్రజాజ్యోతి అక్టోబర్ 3 :**
మండలంలోని ములుగుపల్లి గ్రామ ప్రధాన ద్వారం వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగలను పచ్చదనం అల్లుకుపోయి అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయి.విద్యుత్ స్తంభానికి ఉన్న వైర్లను చెట్ల తీగలు చుట్టుముట్టేశాయి.కొన్ని చోట్ల చెట్ల పొదలు పెరిగి పందిరిలా కమ్మేశాయి.సాధారణంగా వానాకాలంలో గాలి దుమారం, వర్షానికి చెట్ల కొమ్మలు తగిలి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని చెట్ల కొమ్మలను తొలగిస్తారు.కానీ కొన్ని రోజులుగా అల్లుకు పోతున్న తీగలను తొలగించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



**సంగెం,అక్టోబర్03(ప్రజాజ్యోతి):**
మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన బొల్లెబోయిన ఉపేంద్ర భర్త కొమురయ్య,బోల్లెబోయిన కొమురయ్య తండ్రి ఎల్లయ్య,తీగరాజుపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల శంకర చారీ,వివిధ కారణాలతో మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు.అనంతరం ఆశాలపల్లి గ్రామం నుండి రామచంద్రపురం గ్రామం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను(సిఆర్ ఆర్ గ్రాంట్)పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.వారి వెంట ఆశాలపల్లి మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిషోర్ యాదవ్,మండల నాయకులు ఉన్నారు

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించాలి..

**- డాక్టర్ పల్లెపాడు దామోదర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):**
మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ పల్లెపాడు దామోదర్ తెలిపారు. గురువారం ఆత్మకూరు స్వర్ణ భారతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు లింగాదారిత హింస నివారణ పై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ పల్లెపాడు దామోదర్ ముఖ్య అతిది గా పాల్గొని మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న హింసలను ప్రతిఒక్కరు ఖండించాలని, మహిళలు ఆడపిల్లలపై హింసను నివారించేందుకు సంఘాటీత కృషి చేయాలని అన్నారు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి అన్నారు. జాతీయ నేర పరిశోదనా ఘనాంకాల ప్రకారం మహిళలపై హింసలు గత ఐదు సంవత్సరాల నుండి మూడు రెట్లు పెరిగిందని, ప్రతి ముగ్గురు మహిళలో ఇద్దరు హింసకు గురవుతున్నారని, ప్రతి 13 నిముషాలకు ఒక్క వరకట్నాపు హత్య జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళా రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకొని మహిళలపై



జరుగుతున్న హింసలను నివారించుకోవాలని అన్నారు. మహిళలకు, ఆడపిల్లలకు హింసారహిత సమాజాన్ని నిర్మించడంకోసం ప్రభుత్వ సహకార సంస్థల అనుసంధానం తో సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ సెర్ప్ ఏపీఎం లలిత దేవి, మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత, సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సమాఖ్య కార్యదర్శి అరుణ, సీసీ శాంసన్, రజిని సరవోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నా వ్యాఖ్యలు వాపస్ తీసుకుంటున్నా...

- మీ మనోభావాలు దెబ్బతీయటం నా ఉద్దేశం కాదు
- సినీనటి సమంతకు కొండా సురేఖ వివరణ
- కేటీఆర్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గేదే లేదు
- నన్ను కించపరిచే విధంగా మాట్లాడాడు
- అనుకొని సందర్భంలో ఆ కుటుంబం గురించి మాట్లాడాను
- విమర్శల నేపథ్యంలో స్పందించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, అక్టోబర్ 3 (ప్రజాజ్యోతి):**
బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్, అక్కినేని కుటుంబం, సమంతలపై చేసిన అనుచిత కామెంట్లపై తాజాగా మంత్రి కొండా సురేఖ మరోసారి స్పందించారు. తాను కావాలని ఆ వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. తనను కించపరిచేలా మాట్లాడిన కేటీఆర్ ను విమర్శించే క్రమంలో ఓ కుటుంబం గురించి మాట్లాడవలసి వచ్చిందన్నారు. ఆ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు చెప్పారు. తెలంగాణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ బుధవారం (అక్టోబర్ 2) చేసిన కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాఫిక్ గా మారాయి. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను విమర్శించే క్రమంలో ఆమె అక్కినేని నాగార్జున కుటుంబం, హీరోయిన్ సమంత పేరు తెరపైకి తీసుకొచ్చారు. వారి వ్యక్తిగత విషయాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై పలువురు టాలీవుడ్ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతున్న సురేఖ.. మరో మహిళపై ఇటువంటి కామెంట్స్ చేయటం దారుణమని ట్వీట్లు చేస్తున్నారు. అక్కినేని ఫ్యామిలీ, మెగాస్టార్ చిరంజీవి, జూ. ఎన్టీఆర్, ఆర్జీవీ, నటి ఖుష్బూ, నాని తదితరులు సోషల్ మీడియా ద్వారా మంత్రి వ్యాఖ్యలను ఖండించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ ఎట్టకేలకు వెనక్కు తగ్గారు. తాను గాంధీ భవన్లో బుధవారం చేసిన కామెంట్లపై స్పందించారు. కేటీఆర్ తనను కించపరిచే విధంగా మట్లాడారని అన్నారు. తనను వేదనకు గురి చేసిన కేటీఆర్ ను విమర్శించే క్రమంలో ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. అనుకోని సందర్భంలో ఓ కుటుంబం గురించి మాట్లాడినట్లు తాజాగా మీడియా ముందు వెల్లడించారు. 'అనుకోకుండా నా నోట్లో నుంచి ఆ వ్యాఖ్యలు రావాల్సి వచ్చింది. ఆ కుటుంబ సభ్యుల ట్వీట్లు చూసిన తర్వాత నాకు బాధ అనిపించింది. ఆ కుటుంబాన్ని నా వ్యాఖ్యలు నొప్పించాయని తెలిసి బాధపడ్డాను. నేను పడ్డ బాధ వాళ్లు పడకూడదనే.. నా వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటూ ట్విట్టర్లో పోస్ట్ చేశాను.' అని సురేఖ వెల్లడించారు. అయితే కేటీఆర్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తన ఫోటోను సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేసేలా ఉసిగొల్పిన కేటీఆర్ తనకు తప్పనిసరిగా క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. దొంగే దొంగ అనేలా కేటీఆర్ ప్రవర్తన ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక సురేఖ చేసిన కామెంట్లకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపగా.. వాటిపైనా స్పందించారు. కేటీఆర్ లీగల్ నోటీసులపై తాము కూడా లీగల్ గానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

# కెసిఆర్ ను కలిసిన రెడ్యా నాయక్

**మరిపెడ,అక్టోబర్03 (ప్రజా జ్యోతి) :**
ఎర్రవెల్లిలో బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి వర్యులు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి పూల బొకే ఇస్తున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ వారి వెంట మరిపెడ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఆయుబ్ పాషా వున్నారు.



# కేటీఆర్ ను అన్న మాటలకూ మీరు నిలబడతారా.నిరూపిస్తారా

**వరంగల్ తూర్పు అక్టోబర్ 03 ప్రజాజ్యోతి :**

వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ.మంత్రి కొండా సురేఖ మాటలు చూస్తే అనాలోచిత మాటలు, వారి మాటలకు మహిళలు బాధ పడుతున్నారు కేటీఆర్ ను అన్న మాటలకూ మీరు నిలబడతారా... నిరూపిస్తారా... లేదంటే క్షమాపణ చెప్పాలి పుష్ప డైలాగ్ కొట్టారు మరి అ హీరోనే మిమ్మల్ని విమర్శించారు మీ మాటలు చూస్తుంటే గతి తప్పిన మీ ఆలోచనలు. మీ ధోరణి అర్థం అవుతోంది నాయకులుగా మాటలకు క్రెడబులిటీ ఉండాలి. ప్రజలకు మనం అంటే ఆ మాటలు గౌరవం పెంచేలా ఉండాలి... కానీ మీ మాటలు ప్రజలే మిమ్మల్నీ తిట్టుకునేలా ఉన్నాయి నేను అడుగుతున్న వైఎస్ఆర్ ద్వారా లబ్ధిపొంది, అనంతరం ఆయన కొడుకు ద్వారా లబ్ధిపొంది.. వారి కుమారుడినే తిట్టారు.ఆ తర్వాత తెలంగాణ వచ్చిన అనంతరం కేసీఆర్ కుటుంబం మళ్ళీ మీకు రాజకీయ జీవితం ఇచ్చారు నాడు కేటీఆర్ ను పొగిడావు, మరి నాడు తెల్వదా మీకు... కేటీఆర్ ఒక ఇన్సిపిరేషన్, రోల్ మోడల్ వారిని విమర్శిస్తే ఆకాశం, సూర్యుని మీద ఉమ్మినట్టే... అది మీ మీదే పడుతుంది.నాడు మీకు అవకాశం ఇచ్చారు... మీరు పార్టీ బీఫారంపై గెలిచారు... ఇప్పుడు వారినే విమర్శిస్తున్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయపెడుతున్నారు...



వరంగల్ ప్రజలకు నోటీసులు వచ్చాయి , మీ స్టాండ్ ఏంటీ.మీ మీద జరిగిన ప్రచారానికి హరీష్ రావు చెప్పారు, అయినా కుడా కావాలనే టార్గెట్ చేస్తున్నారు.మీ తీరు బోడుగుండుకు మోకాలి ముడి పెడుతున్నారు హామీలు...అమలు పక్కనపెట్టి ఇదేం పని మేము కుడా తగ్గం,పద్ధతి, తీరు మార్చుకోండి ఆరు నెల్లల్లోనే మీరు ఆగమాగం అవుతున్నారు మాటలు వాపసు తీసుకోవాలి ఎనకటికి ఎల్ల గుర్రం ఎక్కాం అంటే నడవదు.అని అన్నారు ఈ కార్యక్రమం లో మాజీ ప్రభుత్వ విప్ దాస్యం వినయ్ భాస్కర్, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు బిఆర్ఎస్ కార్పొరేటర్లు మహిళా కార్యకర్తలు,యూత్ సభ్యులు స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల ఏర్పాటుతో నిరుద్యోగులకు మేలు



**-గ్రంధాలయాలకు వస్తున్న పన్నులను ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలి**

**-గ్రామ ప్రజల సహకారంతో గ్రంధాలయాలను ఏర్పాటు చేసుకోవాలి**

**-తీగరాజుపల్లి గ్రామంలొ ప్రజా గ్రంధాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి చైర్మన్ యం.డి.రియాజ్**

**సంగెం,అక్టోబర్03(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధించాక గ్రంథాలయాలకు మహర్దశ వచ్చిందని,గ్రంథాలయాల ఏర్పాటుతో యువతకు విద్యా ర్థులకు,నిరుద్యోగులకు ఎంతో మేలు అవుతుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం రోజున సంగెం మండలంలోని తీగరాజుపల్లి గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రజా గ్రంథాలయన్ని రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ యం.డి.రియాజ్ తో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నదని అన్నారు.విద్యార్థుల వ్యక్తిగత,సాంఘిక,సాంస్కృతిక అభివృద్ధికి,ఆలోచనలకు జన్మస్థానమని,విద్యార్థులను ఆకట్టుకునేలా గ్రంథాలయాల్లో సమాచార వనరులు,పుస్తకాలను అందుబాటులో ఉంచాలని అన్నారు.గ్రంథాలయాల ద్వారా జ్ఞానం అర్జించిన విద్యార్థులు తమ సొంతంగా చదువుకునే శక్తి కలిగినవారై,వారికి కావలసిన సమాచార అవసరాలను సరైన ఆలోచనా విధానంతో,సత్ప్రవర్తనతో నడుచుకుంటారని అన్నారు.సమస్యలను పరిష్కరించుకునే ధైరాన్ని కలిగి ఉంటారని,అదేవిధంగా వారికి సరైన సమాచారాన్ని తెలుసుకోగలిగిన నేర్పును,ఓర్పును కలిగి ఉంటారని అన్నారు.అనంతరం రాష్ట్ర





గ్రంధాలయ చైర్మన్ యం.డి.రియాజ్ మాట్లాడుతూ..వచ్చే వారంలోపు వివిధ రకాల పుస్తకాలు,పత్రికలు ఉంచేలా చూడాలని సూచించారు.గ్రామ గ్రామాన గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి చేస్తానని,ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానని అన్నారు.తీగరాజుపల్లి ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని,గ్రంధాలయంలో అవసరమైన పుస్తకాలను సమకూర్చితానని తెలిపారు.గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను గ్రామ ప్రజలు,యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలొ ప్రొపెసర్లు వాసం శ్రీనివాస్,తిరుహనరి శేషు,ప్రవీణ్,ఎంపిడిఓ రవీందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదవరెడ్డి,జిల్లా నియోజకవర్గ అధికార ప్రతినిధులు శ్రీనివాస్,రమేష్,జిల్లా నాయకులు నరహరి,తీగరాజుపల్లి ప్రజా గ్రంధాలయ గౌరవ అధ్యక్షులు అంజన్ రావు,అధ్యక్షులు హంస అశోక్,ఉపాధ్యక్షులు మోడెపు వేణుగౌడ్,రంగరాజు అశోక్,గజ్జెల ఏలీయా,ప్రధాన కార్యదర్శి కేర్ల బిక్షపతి,సహాయ కార్యదర్శులు హింగే చిరంజివి,మోడెపు రమేష్,సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ పాషా,తీగరాజుపల్లి సోమ్లాతండా గ్రామ మాజీ సర్పంచులు కరజుగుత్త రమ-గొపాల్,మంగ్యా నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న,యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,మాజీ సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు

## కార్యకర్తలు అధైర్యపడొద్దు..అండగా ఉంటా..!

**-పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**సంగెం,అక్టోబర్03(ప్రజాజ్యోతి) :**

బీఆరెస్ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ ఆదుకుంటానని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.గురువారం రోజున సంగెం మండల కేంద్రంలోని బీఆరెస్ మండల నాయకులు కోడూరు సదయ్య,వెంకట్,సంపత్,తండ్రి కోడూరు మల్లయ్య ఇటీవల మృతి చెంధిన విషయం తెలిసిందే..కాగా మల్లయ్య కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి గురువారం పరామర్శించారు.అనంతరం వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మల్లయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.అదే విధంగా గ్రామంలో గురువారం రోజున మృతిచెందిన ఫొటో గ్రాపర్ బిట్ల రాజేశ్వర్(రవీంద్ర ఫొటో స్టూడియో),కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## "ఆర్.కే.క్లాత్ స్టోర్స్ పుట్ వేర్"ను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**సంగెం,అక్టోబర్03(ప్రజాజ్యోతి):**

మండలంలోని కాపులకనపర్తి గ్రామంలో ఆర్.కే.క్లాత్ స్టోర్స్-పుట్ వెర్ ను గురువారం రోజున పరకల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం షాప్ యాజమాని సదిరం సంపత్ వ్యాపారంను దీవించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు సదిరం చంద్రమౌళి, మాజీ ఉపసర్పంచ్ సదిరం సారంగం, మాజీ వార్డ్ మెంబర్ నల్లతీగల ప్రభాకర్, శ్రీనువాస్ రాజు, రాజు, భిక్షపతి, శ్రీను, రవీందర్ సొసైటి డైరెక్టర్ సదిరం చేరాలు, సుమన్, సమ్మయ్య, సతీష్, రాజు,సంజీవ్, తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ ఫ్యామిలీ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :**

మహబూబాబాద్ పట్టణంలోని రజాల్ పెట్, సలార్ తండ, లలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వే ను పరిశీలించిన,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,మహబూబాబాద్ పట్టణం రజాల్ పెట్, సలార్ తండా, దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం,14, వార్డు, లలో డిజిటల్ సర్వే జరుగుతుంది, ఇంటింటికి తిరిగి ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీ కి డిజిటల్ ఐడి, ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులను ,ప్రత్యేక బృందాలను కలెక్టర్ ఆదేశించారు, మహబూబాబాద్ పట్టణంలో జరిగిన సర్వే లో స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సొల్తి శ్రీలేఖ కు డాక్టరేట్ ప్రధానం చేసిన "అన్నామలై యూనివర్సిటీ"

**-వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న సొల్తి శ్రీలేఖ**

**సంగెం,అక్టోబర్03(ప్రజాజ్యోతి):**




ANNAMALAI UNIVERSITY

మండలంలోని బొల్లికుంట గ్రామానికి చెందిన తోటకురి శ్రీలేఖ(సోల్తి) తన భర్త సోల్తి కిరణ్ గౌడ్ కాకతీయ యూనివర్సిటీ లో పీజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో పార్ట్ టైం అధ్యపకుడిగా పని చేస్తున్న విషయం తెలిసిందే...కాగా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల ప్రోత్సహంతో అన్నామలై యూనివర్సిటీలో 'కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్'విభాగంలో గైడ్ డాక్టర్.ఎస్.విజయ్ భాను,అసోసియేట్ ప్రొఫెసర్ కో గైడ్ డాక్టర్ పొలాల నిరంజన్ రెడ్డి,ప్రొఫెసర్ డీన్ ఆఫ్ సిఎస్సి కిట్స్ పర్యవేక్షణలో రియక్టీవ్ బ్లాక్ చైన్ మోడల్ అండ్ క్రిప్టోగ్రఫిక్ టెక్నిక్స్ టు సెక్యూర్ ద క్లౌడ్ స్టోరోజ్ సిస్టం అనే అంశంపై పీహెచ్డీ పూర్తి చేసి పరిశోధన గ్రంధం సమర్పించగా శ్రీలేఖ కు అన్నామలై యూనివర్సిటీ అధికారులు డాక్టరేట్ ను ప్రధానం చేశారు.సొల్తి శ్రీ లేఖ ప్రస్తుతం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వర్తిస్తున్నారు.సొల్తి శ్రీ లేఖకి డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులు వాగ్దేవి యాజమాన్యం తోటి అధ్యాపకులు రీసెర్చ్ స్కాలర్స్ గ్రామస్థులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# బెదిరింపులకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోండి ..

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచి**

**దామెర, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):**



బెదిరింపులకు పాల్పడుతున్న బిఆర్ఎస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని దామెర మాజీ సర్పంచి గురిజాల శ్రీ రామ్ రెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. గురువారం దామెర మండల కేంద్రంలో శ్రీ రామ్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. దామెర మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులకు సంబందించిన అక్రమ వెంచర్లు వెలిశాయని తెలిపారు. గత కొద్దీ రోజులుగా అట్టి అక్రమ వెంచర్లపై అధికారులు చర్యలు తీసుకున్నారు. అక్రమ వెంచర్ల పై అధికారులు చర్యలు తీసుకుంటే.. మాజీ సర్పంచి నైన తన కారణంగానే చర్యలు తీసుకున్నారని బిఆర్ఎస్ నాయకుడు కక్ష్య పెట్టుకున్నట్లు చెప్పాడు. తన పై కోపం పెంచుకొని.. తన పై దాడి చేయాలని ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. నా సర్పంచి పదవి అయిపొయింది.. నేను చెపితే అధికారులు ఎందుకు వింటారని చెప్పిన వినకుండా నోటికి వచ్చిన రీతిలో దూషిస్తున్నారని తెలిపాడు. కాళ్ళు విరగ కొట్టి, ఊరిలో కనపడకుండా చేస్తానని బెదిస్తున్నట్లు తెలిపాడు. ఈ విషయంలో పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపాడు. తనకు సదరు బిఆర్ఎస్ నాయకుడితో ప్రాణ భయం ఉందని, పోలీసులు రక్షణ కల్పించి, బిఆర్ఎస్ నాయకుని పై క్రిమినల్ కేసులు పెట్టి, చర్య తీసుకోవాలని కోరారు.

# మోటార్ సైకిళ్ళ దొంగను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు

**-10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం. వాటి విలువ: 4,30,000/-**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :**



గురువారం రోజు అనగా తేదీ 03.10.2024 రోజున ఉదయం మహబూబాబాద్ టౌన్ ఎస్హెచ్ ఓ పెండ్యాల దేవేందర్ ఆదేశాల మేరకు, ఎస్సై బి.విజయ్ కుమార్ వారి సిబ్బందితో మహబూబాబాద్, సాలార తండ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి మోటార్ సైకిల్ పై కురవి నుండి వస్తూ, పోలీస్ వారిని చూసి బండిని రోడ్ పక్కకు పడివేసి, పారిపోతుండగా అతన్ని గమనించిన పోలీసులు వెంటపడి పట్టుకొని విచారించగా తన పేరు ధరావత్ భావ్ సింగ్ తండ్రి:భద్రు, వయసు:27సం.లు, కులం:లంబాడ, వృత్తి:కూలి, గ్రామం: ధరావత్ తండ, నివాసం నారాయణపూర్, కురవి మండలం, మహబూబాబాద్ జిల్లా అని చెప్పి తను గత కొద్ది నెలల నుండి మహాబుబాబాద్ ప్రభుత్వ హాస్పిట్ లో, నెహ్రూ సెంటర్ లో, కురవి వీరబద్ర స్వామి గుడి వద్ద మరియు చుట్టు పక్కల తాళం వేసిన 10 మోటార్ సైకల్ లను దొంగిలించి, వాటిలో 6 మోటార్ సైకిల్ లను తక్కువ ధరకు అమ్ముకున్నాడు. ఇంకా తన వద్ద 4 మోటార్ సైకిల్ లు ఉన్నాయి. ఇట్టి నిందుతుని నుండి మోటార్ సైకిల్ లను కొన్న 6 గురు వ్యక్తులను కూడా అరెస్ట్ చేయనైనది. సదరు నిందుతున్ని భార్య గత కొన్ని నెలల క్రితం వదిలి పెట్టి పోయినందున, ఈ పని చేయకుండా,దొంగతనాలకు అలువాటుపడి బైక్ లను దొంగతనం చేసి, వాటిని అమ్మి వచ్చే డబ్బులతో త్రాగి జల్సాలు చేస్తున్నాడు.

**పోలీస్ వారి హెచ్చరిక**

దొంగల నుండి లేక కొత్త వ్యక్తుల నుండి లేక అపరచితులనుండి తక్కువ ధరకు మోటార్ సైకిల్ వస్తున్నాయి అని దురాశ తో ఎవరైనా దొంగ వస్తువులను కొనుగోలు చేస్తే వారి పై చట్ట రిత్య చర్య తిసుకోనబడును. ఈ కేసులో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సీఐ, ఎస్.ఐ మరియు వారి సిబ్బందిని రివార్డ్ లతో అభినందించనైనది.

# మీరు చేసే సహాయం గోల్డెన్ సహాయం అని ఆటో డ్రైవర్ ను సన్మానించిన :-సిఐ బాబురావు

**కొత్తగూడ అక్టోబర్ 3(ప్రజాజ్యోతి) :**



కొత్తగూడ మండలం మొండ్రాయి గూడెంలో నిన్న ఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో పిడుగుపాటుకు గురై గాయాలపాలు అయిన బానోతు బాలు కొత్తగూడ ప్రైమరీ సెంటర్ నుండి నర్సంపేట పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి 18 నిమిషాలలో చేరవేసి బానోతు బాలు ప్రాణాలను కాపాడిన ఆటో డ్రైవర్ గుగులోతూ సురేష్ ను సీఐ బాబురావు సన్మానించారు సిఐ మాట్లాడుతూ కొత్తగూడ మండలం చాలా పెద్ద మండలం సక్రమంగా సౌకర్యాలు లేక చాలామంది ఇబ్బంది పడుతున్నారని మీకేమైనా సమాచారం ఉంటే ఆటో డ్రైవర్లు వారిని వెంటనే కాపాడాలని . ఈ మధ్యకాలంలో రోడ్ల పైన ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతున్నాయి . మీరు వెళ్లే సమయంలో ఎవరికైనా ప్రమాదం ఉంటే వెంటనే వారిని ఆసుపత్రికి తరలించాలి మీరు కాపాడే ప్రాణాలు వారి కుటుంబాన్ని కాపాడిన వాళ్ళు అవుతారన్నారు కొత్తగూడ నుండి నర్సంపేట వరకు గతుకుల రోడ్డు ఉన్నప్పటికీ తన ఆటోను చాకచక్యంగా నడుపుకుంటూ ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన డ్రైవర్ గుగులోతు సురేష్ ను సీఐ బాబురావు ఎస్ఐ కుశ కుమారు సన్మానించారు ముసలమ్మ ఆటో యూనియన్ సభ్యులను అభినందించారు.

# పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు: :సీఎం రేవంత్ రెడ్డి

-ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సీరియల్ నెంబర్ కేటాయించాలి

-సన్న రకం, దొడ్డు రకం ధాన్యానికి వేరువేరు కౌంటర్ , కాంటాలు ఏర్పాటు

-కొనుగోలు సమస్యలు తెలిపేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

-ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ లు ప్రతి రోజు తనిఖీ చేయాలి

-దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి చేయాలి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :**

పక్కా కార్యాచరణతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.గురువారం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 సంబంధించి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లు , డీఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్, అపాయింట్మెంట్ ఆర్డర్ల ప్రక్రియ పై సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి , ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు సంబంధించి జిల్లాలో పటిష్ట కార్యాచరణ తీసుకోవాలని అన్నారు. 7 వేల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. గతానికి భిన్నంగా ఈ సీజన్ నుంచి సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలుకు వేర్వేరు కౌంటర్లు , కాంటాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక సిరియల్ నెంబర్ ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులకు తరలించే ధాన్యం బస్తాల పై ఆ సిరియల్ నెంబర్ వేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల పై తప్పనిసరిగా సీరియల్ నెంబర్ ఉండాలని, దీనికి రెవెన్యూ కార్యదర్శులను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు.ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచి పోకుండా టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులలో ప్రచారం కల్పించాలని, అదే విధంగా సన్న రకం దాన్యం గుర్తింపు పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. బస్తాలలో నింపిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించే లా రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని, ప్రతి రోజు పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు లో వచ్చే ఇబ్బందుల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. రాష్ట్ర బార్డర్ల వద్ద పోలీసులు అప్రమత్తం కావాలని, ఇతర జిల్లాల నుంచి మన వద్దకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. తాళ్ళు,తరుగు ఆంశం లో అవకతవకలు చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల నోడల్ అధికారులు ప్రతి రోజు కలెక్టర్ లతో కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షించాలని అన్నారు. సీఎంఓ అధికారుల సైతం నిరంతరం ధాన్యం కొనుగోలును పరిశీలించాలని, రెగ్యులర్ గా నివేదికలు అందించాలని అన్నారు. 11,062 టీచర్ల భర్త కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి విజయవంతంగా పరీక్షలు నిర్వహించి 1:3 క్రింద 25,239 మందిని ఎంపిక చేసి ఫలితాలు ప్రకటించామని, ఇప్పటి వరకు 9090 మాది అభ్యర్థులు సర్టిఫికెట్లు వెరిఫికేషన్ జరిగిందని అన్నారు. 2 రోజుల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, అక్టోబర్ 9 సాయంత్రం 4 గంటలకు ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు జారీ చేయాలని అన్నారు. దసరా కంటే ముందు టీచర్ల నియామకం పూర్తి కావాలని, జిల్లా కలెక్టర్లు దినిని ప్రాధాన్యత అంశంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. దొడ్డు రకం ధాన్యానికి ప్రపంచంలో డిమాండ్ తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం కూడా కొనుగోలు తగ్గించిందని అన్నారు. ప్రజలకు అందించే రేషన్ బియ్యం అక్రమ రవాణా, దుర్వినియోగాలను అరికట్టేందుకు జనవరి నుంచి సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో తెలంగాణ వ్యాప్తంగా 60 శాతం మేర సన్న రకం ధాన్యం సాగు చేశారని, ప్రభుత్వం 91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా తో చర్యలు తీసుకుంటుందని, దాదాపు 47 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్ల కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. జిల్లా స్థాయిలో అవసరాల మేరకు నూతన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. మిల్లర్ల వద్ద ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి వార్త పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు స్పందించి సమస్య సత్వరమే పరిష్కారం అయ్యేలా చూడాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, తేమ యంత్రాలు వంటి సామాగ్రి సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో దొడ్డు బియ్యం సన్న బియ్యం కొనుగోలుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఒక్క నిమిషం రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సన్న రకం ధాన్యం వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతు, విస్తీర్ణంలో సాగుచేసిన సన్న రకం, వచ్చిన దిగుబడి మొదలగు వివరాలను ధృవీకరించాలని అన్నారు.రవాణా కాంట్రాక్ట్ ప్రకారం వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద షెడ్యూల్ కావాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డిఈఓ వి.రాజేశ్వర్, డిఎంఓ వెంకటేశ్వర్లు, డీఆర్డిఓ మదన్మోహన్ రాజు, లీగల్ మెట్రాలాజీ విజయ్ కుమార్, డిహెచ్ఓ జి.మరియన్న, లతో కలిసి పాల్గొన్నారు.

## బచ్చన్నపే ఎస్సైని కలిసిన నూకలబాల్ రెడ్డి

**బచ్చన్నపేట సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి ):**



బచ్చన్నపేట నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎస్ కె హమీద్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## రగులుతున్న రాజకీయ రగడ...

- నూతన తాహశీల్దార్ అధికారిని మీరు తీసుకోస్తారా..మేము తీసుకురావాలా.

-కోటి రూపాయల నిధులు మంజూరు చేశామన్నది. పాతచింతపండును కొత్త చింతపండు అన్నట్లుగా ఉంది

- పాఠశాలలో రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తాం అన్న మాట మరిచిపోయారా...

- ఇనుగుర్తి మండలం ఎమ్మెల్యే పర్యటనకే పరిమితమైంది

- బొబ్బిలి మహేందర్ రెడ్డి.బిఆర్ఎస్ ఉమ్మడి మండల వర్కింగ్ ప్రెసిడెంట్



**ఇనుగుర్తి అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన వాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.అనంతరం బిఆర్ఎస్ ఉమ్మడి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో కలవమని కొన్ని గ్రామాలు భయాందోళన చెందితే వారందరిని ఏక దాటిపై తెచ్చి మండలం తెచ్చుడో శంకర్ నాయక్ సచ్చుడో అనే నినాదంతో మండలం సాధించామన్నారు. మండలం సాధించడానికి ఎంపీలు రవిచంద్ర,మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎంతో కృషి చేశారని ఇప్పటి కాంగ్రెస్ నాయకులు, అప్పటి టిఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానించారు. మండలానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతుంటే పాత చింతపండును కొత్తచింతపండు గా చెప్పినట్లు ఉందని ఎద్దేవా చేశారు.పాఠశాల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించిన పనులు ఎందుకు పూర్తి కాలేదు,భారీ వర్షాలకు కుంగిపోయి కల్వర్టులను,రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే తట్టెడు మట్టి పోయలేదంటూ,అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే అన్ని కార్యాలయాలు ఏర్పాటు చేస్తామంటు మీడియా సమావేశంలో వాఖ్యానించిన మాటాలను ఎమ్మెల్యే మరిచిపోయారా అంటూ ప్రశ్నించారు.మా ఇనుగుర్తి మండలం ఎమ్మెల్యే కు పర్యటనకే పరమితమైదే తప్ప పనులు కావడం లేదన్నారు. మండలానికి నూతన తహశీల్దార్ ను మీరు తీసుకోస్తారా,మమ్మల్ని తీసుకురమంటూరా అంటూ సవాల్ విసిరారు.ఈ సమావేశంలో పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెతమల్ల చంద్రయ్య,మాజీ ఎంపీటీసీలు పింగళి రజిత శ్రీనివాస్, మంజుల మంగ్య నాయక్,మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,మాజీ ఉప ఉపసర్పంచ్లు గుండ్రపల్లి దేవెందర్,గుగులోత్ నరేందర్ తో పాటు బూర రజిని కాంత్,జాటోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బాలా త్రిపుర సుందరిగా భద్రకాళి అమ్మవారు



**భీమదేవరపల్లి అక్టోబర్03 ప్రజా జ్యోతి :**
బాల త్రిపుర సుందరిగా భద్రకాళిని అలంకరించారు. గురువారం తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో భద్రకాళీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ భద్రకాళి అమ్మవారిని బాలా త్రిపుర సుందరి రూపంలో దేవాలయ అర్చకులు అలంకరించడం జరిగినది. అర్చకులు గణపతి పూజ ,పుణ్యాహ వచనం ,మంటపారాధన ,కలశ స్థాపన, చతుర్ షష్టి ,సహిత లలితా ,సహస్రనామ పారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తకొండ తో పాటు మండలంలో ముల్కనూర్, కొత్తకొండ తదితర గ్రామాలలో దేవి నవరాత్రు ల సందర్భంగా గ్రామాలలో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవాలయంలో ఈఓ కిషన్ రావు దేవాలయ ఉప ప్రధాన అర్చకులు కే రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్ ,రమేష్ ,వీరభద్రయ్య ,వినయ్ శర్మ, సందీప్ శర్మ,శరత్ చంద్ర, శివకుమార్, సిబ్బంది రవీందర్, శ్రీధర్ భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాలతో పార్టి నిబలోపేతం చేయాలి

**- సిపిఐ (ఎం) జిల్లా కమిటీ**

**-కార్య వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**



**మరిపెడ,అక్టోబర్03 (ప్రజా జ్యోతి) :**
ప్రజా ఉద్యమాలతో పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ (ఎం )జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. గురువారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ సీపీఐ(ఎం)గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ శాఖ మహాసభకు హాజరై వీరయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ లభిస్తుందని, కమ్యూనిస్టు దేశాలైన చైనా, క్యూబా, వియత్నం, ఉత్తర కొరియా, లావోస్, శ్రీలంక దేశాలలో ప్రజలు ఇబ్బందులు లేకుండా కమ్యూనిస్టుల వైపుమొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఇలాంటి అమెరికా దేశాల్లో సామ్రాజ్య వాదవ్యతిరేక ఉద్యమాలు సాగుతున్నాయని , దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరుగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా అనేకఉద్యమాలు వస్తున్నాయన్నారు .రానున్న ఐదు రాష్ట్రాలు ఎన్నికల్లో బిజెపి ఓటమి తప్పదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆరు హామీలు, మూడు గ్రూపులుగా ఉందని, హామీల అమలు చేయడంలో ప్రభుత్వ వైఫల్యం కనబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాణాల రాజయ్య. నల్లబోలు లక్ష్మారెడ్డి, పుల్లూరి దేవయ్య, పద్మ,ఎల్.లచ్చయ్య , రాములు,మురళి, తదితరులు పాల్గొన్నారు.శాఖ కార్యదర్శిగా పుల్లూరు దేవయ్య తాళ్లవుకల్, బురహాన్ పురం గ్రామాలకు సిపిఐ(ఎం)శాఖ కార్యదర్శిగా పుల్లూరు దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# అరకోరా సౌకర్యాలతో అంగన్వాడి కేంద్రం

**-వర్ధన్నపేట అంగన్వాడి కేంద్రంలో నేల మీద కూర్చున్న అంగన్వాడి టీచర్లు**

**-సెక్టార్ మీటింగ్లో కూర్చోవడానికి కుర్చీలు లేవు**

**-త్రాగడానికి మంచినీరు లేదు- ఫ్యాన్లు లేవు - టాయిలెట్స్ లేవు**



**వర్ధన్నపేట అక్టోబర్ 02 (ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లో అంగన్వాడి బిల్డింగ్ లో సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని అంగన్వాడి టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలం నుండి వచ్చాము. మాకు కనీస సౌకర్యాలు కూడా కల్పించక పోగా బయట కూర్చో మని అని అన్నారు. కూర్చోవడానికి కనీసం కుర్చీలు కూడా లేవు, త్రాగడానికి మంచి నీరు కూడా లేదు, ఆఫీస్ బయట హాలులో కూర్చున్నాము. ఇక్కడ ఫ్యాన్ కూడా లేదు ఉడకపోతతో ఇబ్బంది పడుతున్నాము. నెల రోజులకు ఒకసారి సెక్టార్ మీటింగ్ ఉంటుంది. ప్రతి మీటింగ్ లో ఇదే పరిస్థితి, అంగన్వాడీ టీచర్లు గా కొంతమంది 25 సంవత్సరాల నుండి పని చేస్తున్నాము. వయసు పెరిగి వృద్ధ వయసుకు వచ్చాము. కాళ్ల నొప్పులతో కింద కూర్చొ లేని పరిస్థితి మాది. మాకు ఇక్కడ సరైన టాయిలెట్స్ సౌకర్యం కూడా లేదు. మహిళలమైన మేము ఎవరితో చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. 5, మండలాలకు మండల కేంద్రమైన వర్ధన్నపేట అంగన్వాడి కేంద్రం లో అరకొర సౌకర్యాలతో బూజు పట్టిన బిల్డింగ్ తో అధ్వానంగా తయారైంది. మీటింగ్ పెట్టడానికి సరైన హాల్ కూడా లేదు. ఉన్న హాలులో కంప్యూటర్ సెక్షన్లు ఉన్నవి, సీనియర్ అసిస్టెంట్ ఒకవైపు కూర్చుంటారు. అంగన్వాడీలకు ఇచ్చే స్టాక్ కూడా అందులోనే ఉంటుంది. ఉన్న కొద్దిపాటి కుర్చీలలో సూపర్వైజర్లు కూర్చుంటారు. మేము మాత్రం ఆరుబయట అరుగు మీద కూర్చొని కాళ్ల నొప్పులతో నరకయాతన పడుతున్నాము. అని పర్వతగిరి మండలం అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం దృష్టి సారించి అంగన్వాడి టీచర్లకు నూతన బిల్డింగ్ సాంక్షన్ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు....

**వర్ధన్నపేట సిడిపిఓ వివరణ....**
మాకు సొంత బిల్డింగ్ లేదు మేము ఇప్పుడు ఉంటున్నది ఎంపీడీవో పాత ఆఫీస్. మాకు ఇచ్చినటువంటి బిల్డింగ్ కూలిపోయింది. ప్రస్తుతం మేము ఇదే బిల్డింగ్ లో ఉండి వర్క్ చేస్తున్నాము. మేము ఎమ్మెల్యేకి ,జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాను. మళ్లీ కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తా . కలెక్టర్ కి ఈ విషయాన్ని విన్నవిస్తానని వర్ధన్నపేట సిడిపిఓ అన్నారు...

# మండలంలో పలు గ్రామాల రోడ్ల పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**పర్వతగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవం లో భాగంగా చెట్లను నాటి అనంతరం ఫ్యాక్స్ నూతన భవనము మరియు 500మెట్రిక్ టన్నుల గోదాముల మరియు శంకుస్థాపన చేసారు. మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయల తో రోడ్డు ,కొంకపాక నుంచి జమాల్ పురం వయ్యా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు ,జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు ,పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2 కోట్ల రూపాయలు రోడ్ల, అనాంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు అనాంతరం గ్రామ నుంచి లోహిత వరకు 1కోటి 80లక్షల రూపాయలతో వేసే రోడ్లకు పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎంపి కడియం కావ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ నుంచి సుమారు 12కోట్ల రూపాయల నిధులు కేటాయించిన మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉండి రాష్ట్రంలో ఒక్కటి ఒక్కటి 6 గ్యారంటీలను పేదలకు అందిస్తన్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మండల కేంద్రంలో 24గం. ల పీహెచ్ ఆసుపత్రి ఉంది దాని 30 పడుకల ఆసుపత్రిగా మార్చేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క, ఎంపీ కావ్య కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డన పుట్టి మొన్న పారిస్ ఒలంపిక్ లో పరుగు పందెంలో 3వ స్థానం సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీస్కొని వచ్చిన జీవంజీ దీప్తి కి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సం. లోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులనీ చూడకుండా అగౌరవపరుస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు మరల ఇలాంటివి పునరావృతమైతే మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టేస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నెనీ రవీందర్ రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ల ప్రజా ప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బియ్యం వితరణ చేసిన అత్తి రేవతి కుమార్

**పర్వతగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ఇల్లందుల అంకుష్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందించి అనంతరం ఇదే గ్రామానికి చెందిన అలుగునూరి సమ్మయ్య, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 50 కేజీల బియ్యం అందజేసిన వడ్లకొండ మాజీ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్, ఈ కార్యక్రమంలో వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు, బలే రాజు గౌడ్, వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, నరుకుడు, రవి పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్, వల్లందాస్, నరసయ్య వడ్లకొండ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ ఉప్పలయ్య, మోడం రమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కోడాటి కుమార్ రావు, వల్లందాస్ ఏలియా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జుట్టుకొండ రాజు మాజీ వార్డ్ మెంబర్, వెంకన్న, కట్ట శ్రీనివాస్, పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి, వల్లందాస్ (చిన్న) రంగయ్య, వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, అలుగునూరి రాజు, నరుకుడు రవి కాంగ్రెస్ నాయకులు వల్లందాస్ భాస్కర్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ రాజేంద్రప్రసాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు, నరుకుడు, సందీప్ యూత్ కాంగ్రెస్ కోశాధికారి, వంగాల, చింటూ యూత్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్, రవి యూత్ కాంగ్రెస్ నాయకులు, వల్లందాస్ చిన్న కొమురయ్య, వల్లందాస్ యాకయ్య, వల్లందాస్ యాకయ్య, వల్లందాస్ ఐలయ్య, మరియు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఆర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**– వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ**

**దామెర, అక్టోబర్ 03, (ప్రజా జ్యోతి):**



హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో ఎన్ ఎస్ ఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని వృద్ధులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. గ్రామంలో సుమారు 200 మందికి పైగా దయాబెటిక్, ఆర్థో, స్కిన్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్తులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ ఆర్ వారిని అభినందించారు. వైద్య శిబిరంలో డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ షగుఫ్తా, నర్సింగ్ స్టాఫ్ స్వాతి, లిఖిత, శ్రీ లక్ష్మి, సోనా, మెడికల్ స్టాఫ్ మహేష్, హరికృష్ణ, పీఆర్వో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి






**– కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 03(ప్రజాజ్యోతి) :**

గురువారం సాయంత్రం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి ఎల్ఆర్ఎస్ పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, మహబూబాబాద్ జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలలో దరఖాస్తు చేసుకున్న ఎల్ఆర్ఎస్ లను క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల వారీగా పరిశీలించి ఇలాంటి సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు, ఇరిగేషన్ శాఖ వారు ఎఫ్ టీ ఎల్, రెవెన్యూ ప్రభుత్వ భూమి చెరువు శికం, దేవాదాయ నాలా, తదితర భూములను, పరిశీలించాలని, మున్సిపల్ పంచాయతీ సిబ్బంది డాక్యుమెంటేషన్ ప్రిపరేషన్ పరంగా పరిశీలించాలన్నారు, దరఖాస్తుదారులకు జాయింట్ సర్వే బృందం ముందస్తు సమాచారం తెలిపి క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అందుకుగాను ఎల్ వన్, ఎల్ టు, బృందాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు, ఈ సమీక్షా సమావేశంలో మహబూబాబాద్ తొర్రూర్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు, డిపిఓ హరిప్రసాద్, డిటిసిపి సాయిరాం, తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు, ఇరిగేషన్, అధికారులు ఎంపీ ఓలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**

పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో దేవి శరన్నరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు చేయగా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు హాజరై అమ్మవారి విగ్రహానికి పూలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు

**హన్మకొండ, అక్టోబర్03(ప్రజా జ్యోతి):**



తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదిగిరి గౌడ్ జన్మదిన వేడుకలు హనుమకొండ లోని ఆయన నివాసంలో గౌడ సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తుల సంక్షేమమే తన ధ్యేయంగా నిరంతరం గౌడ జాతి అభ్యున్నతి కోసం పాటు పడుతున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో బొనగాని యాదగిరి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ కట్ చేసి, పుష్పగుచ్చాలు అందించి,శాలువాలతో సత్కరించినారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేస్తూ తాడిచెట్టు పైనుంచి పడి గాయాల పాలైన, మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలను ఆదుకుంటూ గౌడ కుటుంబాలలో వెలుగులు నింపుతున్న బొనగాని యాదగిరి గౌడ్ కలకాలం నిండా నూరేళ్ళు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నారగొని కుమారస్వామి గౌడ్, రాష్ట్ర సెక్రటరీ బయ్యాగోని కుమారస్వామి గౌడ్, పర్కాల సమ్మయ్య గౌడ్,తెలంగాణ గౌడ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాటూరి రవీందర్ గౌడ్, ఎరుకొండ పవన్ గౌడ్, చింత రమేష్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపూరి రాజయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి దూలం రాజేందర్ గౌడ్, తీగల రాజ్ కుమార్ గౌడ్,జై గౌడ ఉద్యమం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్, గ్రేటర్ వరంగల్ గోపా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు చిర్ర అశోక్ గౌడ్, కాజీపేట మండల అధ్యక్షులు నర్మెట వేణు గోపాల్ గౌడ్, హనుమకొండ జిల్లా జేపీసీ అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిపొందిన రైతులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పర్వతగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**



పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఇటీవల రుణమాఫీ అయిన వారికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ద్వారా నూతన రుణాలు లబ్ధిపొందిన రైతులకు పాక్స్ చైర్మన్ ,కమిటీ సభ్యుల సమక్షంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు చెక్కులను పంపిణీ చేసారు. అనంతరం గ్రామంలోనీ సీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



హన్మకొండ, అక్టోబర్03(ప్రజా జ్యోతి):
రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం హన్మకొండలోని అంబేద్కర్ కూడలిలో ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆతవాలా ఆవిర్భావ సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీనవర్గాల కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగమల స్నేహలత, ఎర్ర చంద్రమౌళి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



హన్మకొండ, అక్టోబర్03(ప్రజా జ్యోతి):
మంత్రి కొండ సురేఖ పై తన పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలచే అనుచిత వ్యాఖ్యలు చేయించడాన్ని నిరసిస్తూ మహిళా కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో గోకుల్ జంక్షన్లో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బంక సరళ మాట్లాడుతూ ప్రజాపాలనందిస్తున్న కాంగ్రెస్ ను చూసి ఓర్వలేక సంస్కారం కోల్పోయి మహిళా మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న కేటీఆర్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకుని కొండ సురేఖకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పరుణామాలు మళ్లీ ఎదురవుతే మహిళ లోకం ఊరుకోదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బొంత సుజాత,మనుత విజయ, బొల్లు భాగ్యలక్ష్మి, బి. మౌనిక లక్ష్మీ కొమరమ్మ సరస్వతీ వరలక్ష్మి 59 వ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాళ్ల సుగుణ, మున్ని తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి అండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి..

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :
ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన చిట్యాల నితిన్ మహబూబాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి రావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం మెడికల్ విద్యార్థి చిట్యాల నితిన్ కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడం. దింతో తన పరిస్థితిని అర్థం చేసుకొని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, కడియం ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు

- వారానికి 35 గంటల పని దినాల కోసం పోరాటాలు
- డబ్ల్యూ ఎఫ్ టి యు 79 ఆవిర్భావ దినోత్సవం
- సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్




హన్మకొండ, అక్టోబర్03(ప్రజా జ్యోతి):
ప్రపంచ కార్మిక సంఘాల సమైఖ్య 79 ఆవిర్భావ దినోత్సవం గురువారం సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి యుద్ధం వద్దు శాంతి వర్ధిల్లాలి సామ్రాజ్యవాదం నశించాలి కార్మికులకు గౌరవప్రదమైన వేతనాన్ని ఇవ్వాలి డబ్ల్యు ఎఫ్ టి యు జిందాబాద్ సిఐటియు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి. ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంఘాల సమైక్య డబ్ల్యు ఎఫ్ టి యు అక్టోబర్ మూడో న ఆవిర్భవించి నేటికి 79 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. డబ్ల్యు ఎఫ్ టి యు సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కార్మిక వర్గ ఐక్యత కోసం ప్రపంచ కార్మికులను ఐక్యం చేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు. కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుదల కోసం డబ్ల్యు ఎఫ్ టి యు కృషి చేస్తుందని వారానికి ఐదు రోజులు 35 గంటల పని దినం కోసం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు నడుస్తున్నాయని ఆయన తెలిపారు సామ్రాజ్యవాదం బహుళ జాతి కంపెనీలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచీకరణ విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారి సామ్రాజ్య దేశాలు చిన్న దేశాలపై యుద్ధాన్ని ప్రకటించి యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్యం సామాజిక స్థితిగతులను కార్మికులకు అందే విధంగా రాబోవు కాలంలో ఐక్య ఉద్యమాలు చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్లా అశోక్, బొల్లారం సంపత్, జిల్లా కమిటీ సభ్యులు ఆలకుంట్ల యాకయ్య, నవనీత, యశాబాబు, ఏ. మల్లయ్య, ఎం. శ్రీనివాస్, నాగరాజు, రమ, సునీత, మణమ్మ, లీల తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బతుకమ్మ సంబరాలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :
హన్మకొండ డ్రీమ్ ల్యాండ్ గార్డెన్స్ లో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు, బతుకమ్మ పోటీలు బుధవారం నాడు ఘనంగా జరిగాయి. లయన్స్ క్లబ్ హన్మకొండ సుబేదారి ఆధ్వర్యంలో ఈ వేడుకలను, బతుకమ్మ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 320 ఫ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, అతిథులు క్యాబినెట్ సెక్రటరీ లయన్ హబీబ్, లయన్ జన్నపురెడ్డి రాజిరెడ్డి, లయన్ హరి కిషన్ రెడ్డి, లయన్ రేవూరి రమణా రెడ్డి, లయన్ హరితా రెడ్డి, లయన్ డా. సిరికొండ భాస్కర్ రావు తదితరులు బెస్ట్ బతుకమ్మ, బెస్ట్ బతుకమ్మ పాట, ఉత్తమ వస్త్ర ధారణ, బతుకమ్మ బాగా ఆడిన వారిని విజేతలుగా ఎంపిక చేశారు. జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి వారికి బహుమతులను ప్రదానం చేశారు. డ్రీమ్ ల్యాండ్ గార్డెన్ లో నిర్వహించిన ఈ వేడుకకు కాకతీయ కాలనీ ఫేజ్ 2, అక్షర కాలనీ, పెద్దమ్మ గడ్డ, జ్యోతి బసునగర్ సమీప కాలనీల మహిళలు బతుకమ్మలతో వచ్చి ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని అందరికీ తెలిసేలా, మన సంస్కృతిని భావి తరాలు మర్చిపోకుండా ఉండేలా కాపాడుకునే బాధ్యత మనందరికీ ఉందన్నారు. ఈ సందర్భంగా తన చిన్నప్పుడు గునుగు పూలను తెచ్చి బతుకమ్మలను



పేర్చేందుకు రంగులలో ముంచి తాము పోటీ పడే వారిమని, తాము కూడా ఇంట్లోని మహిళలకు తోడ్పాటు అందించిన రోజులను గుర్తు చేసుకున్నారు. తెలంగాణా సంస్కృతీ, సాంప్రదాయాలకు పట్టుకొమ్మ బతుకమ్మ పండుగ అని చెప్పి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో సుబేదారి హన్మకొండ లయన్స్ క్లబ్ సభ్యులు, లియో క్లబ్ సభ్యులు కీలక భూమిక పోషించారు. హన్మకొండ సుబేదారి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డా. ధరణికోట వీణా వాణి, సెక్రటరీ సలీముద్దీన్, అడ్మినిస్ట్రేటర్ అబ్బు బుచ్చిరెడ్డి, అబ్బు కల్యాణి, నేతాని సులోచన, కోటిని శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేపాల్ పర్యటనలో విహారి టూర్ బృందం

పరకాల,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :
హన్మకొండ జిల్లా పరకాల కేంద్రంగా కేవలం విహార యాత్రల కోసం ఆవిర్భవించిన విహారి టూర్ బృందం నేపాల్ దేశం లోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతూ వున్నారు. ప్రతీ రెండు ఏళ్ళు కు ఒక సారి వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ అక్కడి విషయాలను తెలుసుకుంటూ తమ తమ ఆయుష్షు ను పెంచుకోవడం జరుగుతుంది. ఈ సారి నేపాల్ పర్యటనలో భాగంగా లుంబిని, బైరవ, పొక్రా, ఖాట్మండు, పశుపతి ఆలయం, ముక్తినాథ్ తదితరాలను దర్శించు కోనున్నారు. హన్మకొండ లోని ఎస్.ఆర్ ట్రావెల్స్ వారి ఆధ్వర్యంలో వారి రూట్ మ్యాప్ మేరకు శ్రావణ్, సాయి ల పర్యవేక్షణ లో నేపాల్ లో సందడి చేస్తున్నారు. కొండలు, గుట్టలు, అపురూప చారిత్రక కట్టడాలు, ప్రదేశాలు చూస్తూ తమ సభ్యులు జీవితం లో మరచి పోలేని అనుభూతిని పొందుతూ వున్నారు అని అధ్యక్షులు చందా రాజేందర్ అన్నారు. ఆర్థిక కార్యదర్శి యం.శివ కుమార్, ప్రతినిధులు దావు రమేష్, కామిడి శ్రీధర్ రెడ్డి, రాధా కృష్ణ, పల్నాటి రాజేందర్ కర్నాకర్, కిషన్ రెడ్డి, పాశం సంజీవరెడ్డి, వాస్ దేవ్ రెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, లదే రమేష్, సూర్య, పరమేశ్వర్, కామిడి సతీష్ రెడ్డి, మాలతీ, స్వరాజ్యం, నిర్మల పాల్గొన్నారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ను ప్రారంభించి ఎమ్మెల్యే నాయిని





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :**
ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఆధారంగానే రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వరంగల్ వెస్ట్ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట 48 వ వార్డులోని రామాలయం వీధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే ను ప్రారంభించి మాట్లాడుతూ వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలోని 48 వ వార్డు,పదవ వార్డుల ను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి ఇక్కడ నుంచే సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ డిజిటల్ కార్డుల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వీటి ద్వారా ప్రభుత్వానికి చాలా సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు ఏదైనా పథకం ఇవ్వాలన్నప్పుడు వీటి ఆధారంగానే అందించడం జరుగుతుందని అన్నారు.గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చాలా శ్రద్ధ తీసుకుంటూ త్వరగా కార్డులు జారీకి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ 48 వ వార్డులో సర్వే ప్రారంభించినట్లు, ఈ వార్డులో లిస్టులో ఉన్న కుటుంబాల వివరాలు ప్రింట్ చేసి ఇవ్వడం జరిగిందని, వీటి ప్రకారం చనిపోయిన వారిని తీసివేస్తూ కుటుంబంలో జన్మించిన మరియు కొత్తగా వచ్చి నా వారిని చేర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొత్తగా షిఫ్ట్ అయిన కుటుంబాల వివరాలను చేర్చడం జరుగుతుందని కుటుంబంలో సీనియర్ అయిన మహిళ ను కుటుంబ పెద్దగా పరిగణించి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాళాలు వేసి ఉంటే లేదా సర్వే వారు వచ్చినప్పుడు లేనివారి వివరాలను అవార్డులో ఒకచోట సర్వే చేసిన చేసే వారిని ఉంచడం జరుగుతుం దని వారు సర్వే చేసే వారి దగ్గరికి వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డులు ఇవ్వాలని ఉద్దేశంతో ఉం దని దానిని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ వరంగల్ వెస్ట్ నియోజకవర్గంలో 48 మరియు 10 వార్డులను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించటం జరిగిందని, ఈ సర్వే కొరకు 12 టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, కాజీపేట తాసిల్దార్ బా వ్ సింగ్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ రుద్రేశ్వర వేయి స్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు

## - పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని దంపతులు



**హన్మకొండ, అక్టోబర్03(ప్రజా జ్యోతి):**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం హనుమకొండలోని వేయి స్తంభాల ఆలయంలో శ్రీ రుద్రేశ్వరా స్వామి వారికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆయన సతీమణి నీలిమారెడ్డి కూతురు గోదారెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ఆలయాల్లో జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారభించారు. వేయి స్థంబాల ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ని ప్రత్యేకంగా వేదమాంత్రోచరణాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేందర్ శర్మ,, వేద పండితులు, కాంగ్రెస్ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## -శరన్నవరాత్రుల సందర్భంగా చీరెలు సమర్పించిన మధువంశీకృష్ణ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 3 :**
దుర్గామాత ఆశీస్సులతో మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని జిల్లా ప్రధానకార్యదర్శి మొకిరాల మదువంశీకృష్ణ ఆకాంక్షించారు. గురువారం చిట్యాల మండలంలోని నైన్ పాక,చిట్యాల (చింతళ్లపల్లి), తిర్మలాపూర్, చల్లగరిగె, జడల్ పేట, గోపాలపురం గ్రామాల్లో దుర్గాదేవి మండపాలను దర్శించుకున్నారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి అలంకరణకు 10 చీరల చొప్పున సమర్పించారు. ఈసందర్భంగా శ్రీ రామకృష్ణ పరమహంస ట్రస్ట్ .ట్రస్ట్ సభ్యులు శాలువతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నరేందర్ స్వామి,నక్క భాస్కర్, కంచర్ల రమేష్, సుదగాని ప్రభాకర్, నూక వీరయ్య, , నాపాక చైర్మన్ యాదండ్ల రాజయ్య, నక్క రవి,చిన్నాల శ్రీనివాస్,నూక రాజు,మహేష్,శివ,రమేష్, చిన్నాలసాయి, వెంకటేశ్వర్లు,సావటి రవి,గడిపెల్లి విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు సర్వే ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సోద.



**పరకాల,అక్టోబర్ 03, ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్రం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ సర్వే గురువారం పరకాల మున్సిపల్ రెండవ వార్డులో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయ్ పాల్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నరసింహ , స్థానిక 2వ వార్డు కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, శనిగరపు రజిని నవీన్, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎండి ముఫినా ఫాతిమా హామీద్, షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా రెండో వార్డ్ ఇంచార్జి బొచ్చు జెమిని, నాయకులు బొచ్చు సంపత్,మంద శ్యామ్, జూపాక కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ సర్కార్

## యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల యాకాంతం

**వర్ధన్నపేట అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన దిశగా అడుగులు వేస్తుందని వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల యాకాంతం తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హైడ్రా పనితీరుపై అధికారంలో ఉన్నప్పుడు ఒకలా అధికారం కోల్పోయాక మరో విధంగా మాట్లాడటం బిఆర్ఎస్ పార్టీకి తగదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉండగా హైదరాబాదులోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటామని పలు సందర్భంలో మాట్లాడారని గుర్తు చేశారు. తీరా అధికారం కోల్పోయాక కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడంతో హైదరాబాద్ లోని అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని కుల్ల యాకాంతం హెచ్చరించారు. అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం మాడిన కెసిఆర్ సర్కారును ప్రజలు గద్దె దించిన బుద్ధి రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చర్యలు తీసుకుంటే తప్పేంది అని ప్రశ్నించారు. ప్రతి ఏడాది వర్షాకాలంలో హైదరాబాద్ ప్రజలు వరదలతో ప్రాణాలు కోల్పోతుంటే చూస్తూ కూర్చున్న మాజీ సీఎం కేసీఆర్ మాత్రమేనని వ్యంగంగా అన్నారు. హైదరాబాదులోని ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు హైడ్రా పని చేస్తుందని పేర్కొన్నారు చెరువులను కుంటాలను కబ్జా చేసి అక్రమ కట్టడాలను నిర్మించి ప్రకృతికి విరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర నష్టం జరుగుతుందని కుల్ల యాకాంతం అన్నారు. ప్రజా పాలన దిశగా సీఎం రేవంత్ రెడ్డి పలు సంస్కరణలను ప్రవేశపెడుతున్న తరుణంలో ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టడం మానుకోవాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వరదల సమయంలో హైదరాబాద్ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తు తరానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నియోజకవర్గాన్ని గతంలో ఎప్పుడు లేని విధంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని కుల్ల యాకాంతం తెలిపారు...

## దశదినకర్మలో పాల్గొన్న అంబేద్కర్ సంఘం



**టేకుమట్లఅక్టోబర్ 3 ప్రజాజ్యోతిన్యూస్ :**
మండలంలోని పెద్దంపల్లెగ్రామంలో శాస్త్రాలకొమరయ్య దశదినకర్మ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులుఅర్పించి ప్రగాఢసానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి 25 కిలోలబియ్యం అంబేద్కర్ సంక్షేమ సంఘం నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈకార్యక్రమంలో చిట్యాలసారయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుఎలుకటి రాజయ్య, అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులు అరకొండ రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ కన్న వారుగుల సంపత్, ఏకశీను మచ్చలు రవీందర్ శాస్త్రాలకిరణ్, తిరుపతి రాజయ్య, సమ్మయ్య, దుర్గయ్య,సదయ్య రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ. చింత రాజును గురువారం ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు గిరగాని క్రాంతి గౌడ్, భూక్య వీర్య నాయక్, గిరగాని కార్తీక్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

### ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రులు.. గ్రామాలలో తొలి రోజు బాలా త్రిపుర సుందరి కి ప్రత్యేక పూజలు

-శైలపుత్రి అలంకారంలో అమ్మవారు

**డోర్నకల్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి) :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని పలు గ్రామాలలో చిలుకోడు, గొల్లచర్ల, బూరుగుపాడు, పేరుమాండ్లసంకీసా, తోడేళ్ళగూడెం, ములకలపల్లి, మన్నెగూడెం, అమ్మపాలెం, డోర్నకల్ మున్సిపాలిటీలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరి రూపంలో అర్చకులు అలంకరించడం జరిగినది. అర్చకులు గణపతి పూజ ,పుణ్యాహ వచనం ,మంటపారాధన ,కలశ స్థాపన, చతుర్ షష్టి ,సహిత లలితా ,సహస్రనామ పారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోర్నకల్ తో పాటు మండల వ్యాప్తంగా గ్రామాలలో దేవినవరాత్రుల సందర్భంగా గ్రామాలలో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సితక్క

**పర్వతగిరి, అక్టోబర్ 03 (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఫ్యామిలీ డిజిటల్ కార్డు కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి,ఎంఎల్ఏ నాగరాజు,ఎంపీ కడియం కావ్య చేతులమీదుగా ప్రారంభం చేశారు. పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో పలు గ్రామాల రోడ్ల పనులకు శంఖు స్థాపన చేసిన పంచాయితీ రాజ్ శాఖ,రూరల్ డెవలప్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చే శంకుస్థాపన చేయించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు , నియోజక వర్గ ప్రజలు అభినందించారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవం లో భాగంగా చెట్లను నాటి అనంతరం ప్యాక్స్ నూతన భవనము ,500మెట్రిక్ టన్నుల గోదాముల ,శంకుస్థాపన చేసి అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయల తో రోడ్డు, కొంకపాక నుంచి జమాల్ పురం వయ్యా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు మరియు జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు ,పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2 కోట్ల రూపాయలు రోడ్ల ,అనాంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు అనాంతరం గ్రామ నుంచి లోహిత వరకు 1కోటి 80లక్షల రూపాయలతో వేసే రోడ్లకు శంకుస్థాపనను పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఎంపి శ్రీమతి కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంఖు స్థాపన చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మంత్రి చే మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ప్రతి



ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి అన్నారు. రానున్న రోజుల్లో పేదింటి బిడ్డలు సన్నబియ్యాన్ని అందిస్తున్నాం. 500 బొనస్ తో సన్నవడ్లీ కొనుగోలు చేస్తున్నాం అని అన్నారు. బతుకమ్మ దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలతో కోలాటం ఆడారు. బతుకమ్మ పడుగకి పెద్ద అన్న హొదాలో మహిళలకు చీరల పంపించి ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ,పంచాయతీ రాజ్ శాఖ నుంచి సుమారు 12కోట్ల రూపాయల నిధులు కేటాయించిన మంత్రి సీతక్కకి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్య రాణి టేస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై కొండచిలువ.

-భయభ్రాంతులకు గురైన బాటసారులు.

**వెంకటాపురం అక్టోబర్ 03(ప్రజాజ్యోతి) :**



ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం నుండి కమ్మరిగూడెం వెళ్లే రహదారి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలోని చుట్టుపక్కల ఉన్న గుబురు పొదల నుండి రాత్రి సుమారు ఏడు గంటల ప్రాంతంలో భారీ కొండ శిలువ రోడ్డు రోడ్డుమీదకు రావడంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు, ప్రజలు భయంతో వనికి పోయారు.జనాల అలికిడికి చూస్తుండగానే మళ్లీ పొదల్లోకి జారుకుంది.పాములను పట్టే వారు ఎవరైనా కొండచిలువను పట్టుకొని అడవిలో వదిలేస్తే బాగుండని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## నేల వైపు చూస్తున్న నిఘా నేత్రాలు

**డోర్నకల్ అక్టోబర్ 03 (ప్రజా జ్యోతి):**



డోర్నకల్ మండలంలోని చిలుకోడు గ్రామంలో నిఘా కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నామ మాత్రంగా ఉన్నాయి. దొంగతనాలు, రహదారి ప్రమాదాలు,అక్రమ రవాణా తదితర నేర సంఘటనలకు సంబంధించి నిందితులను త్వరగా గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.గత నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి సీఐ ఇస్లావత్ శ్రీనివాస్ గ్రామంలో ప్రజల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో పని చేయడం లేదు.దీంతో దొంగతనాలు జరిగినా నిందితులను పట్టుకోవడం సమస్యగా మారుతుంది.గత నెల మోటర్లు, ఇనుప రాడ్లు దొంగతనం జరిగిన విషయం అందరికి తెలిసిందే. డోర్నకల్ మండల వ్యాప్తంగా అరకొరగా మండలంలో సీసీ కెమెరాలు పనిచేయక పోవడంతో మత్తు పానియాలకు, దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్థులు, గ్రామ పెద్దలు వెల్లడించారు. ప్రస్తుత సీఐ భూక్య రాజేష్ సీసీ కెమెరాల మీద నిగా పెడతారా స్పందించి పాత కెమెరాలను పనిచేసేల చేసి,మరికొన్ని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారా లేదా అని గ్రామం మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండాలని గ్రామస్థులు కొరుతున్నారు

## జనగామ పట్టణంలోని వాసవి కాలనీ లో బతుకమ్మ పండుగ



**జనగామ జిల్లా అక్టోబర్ 03( ప్రజా జ్యోతి):-**
జనగామ పట్టణంలోని బతుకమ్మ పండుగ వేడుకలు పెద్ద ఎత్తున ఘనంగా జరిగినవి .ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మల తో రావడం పండుగను గొప్పగా జరుపుకోవడం పట్ల వాసవి కాలనీ మహిళలు గట్టు అరుణ. తడకమళ్ళ శారద. గడ్డం అనుష . అంజన.బైరగోని నిర్మల. పద్మ. సత్య లక్ష్మి. నాగరాణి .సౌమ్య. అనుష. శ్రీలత.ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గట్టు వెంకటేశ్వర్లు అభినందించారు.

## ప్రతి కుటుంబానికి డిజిటల్ స్మార్ట్ కార్డ్

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**



నర్సంపేట పట్టణం 18 వ డివిజన్లో డిజిటల్ స్మార్ట్ కార్డ్ పైలెట్ ప్రాజెక్టు నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆధార్ కార్డు,రేషన్ కార్డ్,ఓటర్ ఐడి కార్డ్ లాగా కాకుండా అన్నిటిని కలిపి ఒక్కటే స్మార్ట్ కార్డుగా కుటుంబ డిజిటల్ కార్డ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని,అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలకు దృష్టికి తీసుకువెళ్లి చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తాహసిల్దార్ రాజకుమార్, కమిషనర్ జోనా, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్,మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయకుమార్. మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.